

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,20 ఆగస్టు 2025 | 8 పేజీలు


## ఏజెన్సీలో ఎడతెరిపి లేని

# భారీ వర్షాలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న కొండవాగులు - అస్తవ్యస్తంగా జనజీవనం
- భూపతిపాలెం డ్యాం గేట్లు ఎత్తి నీరు విడుదల





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గతవారం రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో అనేక కొండవాగులు ఉప్పంగి ప్రవహిస్తున్నాయి. దీంతో వందలాది గిరిజన గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీతపల్లి వాగుతో పాటు అనేక కొండ వాగులు ఉప్పంగి వరదనీరు ఉధృతంగా జలాశయాల్లోకి చేరడంతో గేట్లు ఎత్తి మీరు దిగువకు విడుదల చేస్తున్నారు. రంపచోడవరం సమీపంలోని భూపతి పాలెం జలాశయంలోకి వరదనీరు భారీగా చేరి ప్రమాద స్థాయికి చేరుకోవడంతో గేట్లు ఎత్తి వరదనీరు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో కొండ వాగులపై కట్టిన

- తరువాయి 2లో..

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



-లోతట్టు ప్రాంతాల ప్రజలకు మంత్రి కందుల దుర్గేష్ సూచన
-అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం, రాష్ట్రంలో, ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద పెరుగుతున్నందున గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది వద్ద ప్రస్తుతం నీటి మట్టం, ప్రవాహం,వేగం,సేఫ్టీ బారికేడ్లు,రక్షణ చర్యలు పరిశీలించి ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని ఈసందర్భంగా

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంతోనే

# స్వర్ణాంధ్ర సాకారం

- ప్రజలకు అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా
- ఏడాదిలోనే హామీలన్నీ అమలు చేశాం
- మన ఊరు - మన సుభాష్ కార్యక్రమంలో మంత్రి సుభాష్




**కాజులూరు,మేజర్‌న్యూస్:** ప్రజలకునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టిసుభాష్అన్నారు. రామచంద్ర పురం నియోజవర్గం కాజులూరు మండలం జగన్నాథగిరి గ్రామంలో నిర్వహించిన మన ఊరు-మన సుభాష్ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరించారు. గ్రామాలుదేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చించి పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే నియోజకవర్గానికి రూ.125కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటిక ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మంత్రి స్పందిస్తూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఒక్కరికి తాగునీరు పుష్కలంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రధాన్యత నిచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసి ప్రజల చేత మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రేయింబవళ్లు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆయా మండల అధ్యక్ష, కార్యదర్శులు,క్లస్టర్,బూత్ ఇన్చార్జిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిహెచ్ కేంద్రం పరిశీలన

## చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

-ప్రత్యక్ష ప్రసారం,ముఖాముఖి స్క్రీన్ ఏర్పాట్లపై సూచనలు
-ముఖ్యమంత్రి వర్చువల్‌గా, మంత్రులు ప్రత్యక్షంగా పాల్గొనే కార్యక్రమం



**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ :** ధవళేశ్వరం గ్రామపంచాయతి పరిధిలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం పరిశీలించారు.ఆగస్టు 20న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ ద్వారా కేంద్రాన్ని ప్రారంభించనున్న సందర్భంలో, జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌లు ప్రత్యక్షంగా

- తరువాయి 2లో..

## పెద్దాపురం నియోజవర్గంలో

## పర్యటించనున్న సీఎం చంద్రబాబు

- ప్రజా వేదిక, హెలిపాడ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సన్మోహన్,జెసి,ఎమ్మెల్యే రాజప్పలు





**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాపురంలో పర్యటించే అవకాశం ఉన్నందున మంగళ వారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవిన్యూ పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో హెలిప్యాడ్,ప్రజా వేదిక, ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. తొలుత సామర్లకోట ఆంజనేయ స్వామి గ్రామ వద్దఉన్న పూర్ణ కళ్యాణమండపం,పెద్దాపురం - జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, మరిడమ్మ గుడి వద్ద ఉన్న చెరువు, మెట్టేవారి కల్యాణ మండపం ఇతర ప్రదేశాలను ఆయన

- తరువాయి 2లో..

## మాజీ మంత్రి 'కన్నా'కు

## పితృ వియోగం

- నియోజకవర్గానికి 'పెద్దాయన' ఇక లేరు
- సంతాపం వ్యక్తం చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైసీపీకి చెందిన మాజీ మంత్రి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తండ్రి సీనియర్ నాయకులు కురసాల సత్యనారాయణ మంగళవారం ఉదయం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కురసాల సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడతున్నారు. మాజీ మంత్రికి కన్నబాబుకు నియోజకవర్గ అభివృద్ధిలో తనయుడితో

- తరువాయి 2లో..

# ఏజెన్సీలో ఎడతెరిపి లేని భారీ వర్షాలు

**మొదటిపేజి తరువాయి**

కల్వర్టులు పైనుండి వరదనీరు ప్రవహించడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరోవైపు గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో నది తీరంలోని గిరిజన గ్రామాల ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు.భారీ వర్షాలు వరదల కారణంగా వందలాది గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు చీకట్లో కాలం గడుపుతున్నారు. దేవీపట్నం మండలం పి.గొందూరు వద్ద గోదావరి నది తీరంలోని పోచమ్మ అమ్మవారి ఆలయం పూర్తిగా నీట మునిగింది. భక్తులు ఎవరూ అమ్మవారి దర్శనం కోసం రావద్దు అని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. వర్షాలు ఎక్కువగా పడి కొండ చరియలు రహదారికి ఇరువైపులా పడుతున్నందుకు మారేడుమిల్లి-చింతూరు ఘాట్ రోడ్డులో అప్రమత్తంగా రాకపోకలు సాగించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కొండ వాగులు పొంగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి..**రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు తగ్గేవరకు ఏజెన్సీలోని పర్యాటకులకు పర్యాటక ప్రాంతాలకు అనుమతి లేదని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలు నుండి అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలతో, తహసిల్దార్లతో, ప్రత్యేక అధికారులతో భారీ వర్షాలు కారణంగా ప్రత్యేకమైన చర్యలు చేపట్టే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అన్ని మండలాలలో ప్రజలకు అత్యవసర సమయాలలో సహాయ సహకారాలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో వరదలకు సంబంధించిన డ్యూటీలు వేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి పర్యటక ప్రాంతాల న్ని వర్షాలు తగ్గేవరకు పర్యాటకులకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతిం చబోమని ఆయన అన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలలోని ప్రజలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటి రావద్దని అదేవిధంగా వర్షాలు తగ్గిన వెంటనే వివిధ రకాలైన వ్యాధులు ప్రభలకుండా పారిశుధ్య కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిర్వహించే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ ప్రజలకు అప్రమత్తం చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో రెవిన్యూ శాఖ ద్వారా ప్రత్యేక విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో వర్షాలు తగ్గేవరకు అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదలకు సంబంధించిన సమస్యలు ఉన్న ఎడల అదేవిధంగా ఎక్కడైనా వరదలలో బాధపడుతున్న వారు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ :18004252532, 08864 243561 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరని ఆయన అన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజి తరువాయి**

మంత్రి దుర్గేష్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ కు 8.29 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని,తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయని

భద్రాచలం దగ్గర నీటి మట్టం తగ్గుతున్నప్పటికీ తెలంగాణలోని కాళేశ్వరం నుండి నీటిని విడుదల చేయడంతో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలెవరూ నదిలోపలికి వెళ్లి స్నానాలు చేయొద్దని, యువత సెల్ఫీలు దిగేందుకు నదీ సమీపానికి వెళ్లడం ప్రమాదకరమని మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరించారు.

## పారదర్శకంగా కోర్టు ఉద్యోగాల పరీక్షలు

**- 3వ అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కోర్టు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు పారదర్శకంగా ఆన్లైన్ పరీక్ష ఉంటుందని కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి మూడు రోజులపాటు కాకినాడ, రాజమండ్రి, అమలాపురం కేంద్రాల్లో కోర్టు ఉద్యోగులకు పరీక్ష ఆన్లైన్ విధానంలో జరుగుతుందని మెరిట్ ఆధారంగా సిబ్బంది ఎంపిక జరుగుతుందన్నారు. అటెండర్, పిఎస్ ఎగ్జామినర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ దళారులను నమ్మవద్దని సూచించారు.

ఎవరికీ ఎటువంటి డబ్బులు ఇవ్వవద్దని దరఖాస్తుదారులు గుర్తించాలని తెలిపారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని స్వయంగా ఆన్లైన్ విధానంలో పరీక్షలు హాజరవ్వాలని తెలిపారు. ఉదయం 7:30 నిమిషాలకు, 11:30 నిమిషాలకు, మధ్యాహ్నం 2:30 నిమిషాలకు మూడు షిఫ్ట్‌లో పరీక్షలు జరుగుతాయన్నారు. మెరిట్ ఉన్నవారికి సెలక్షన్ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని 3వ అదనపు జిల్లా జడ్జి తెలిపారు.

## ‘ఆదిత్య’లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు 19వ తేదిన జరుపుకునే ఫోటోగ్రఫీ డే సందర్భాన్ని పురస్కరించుకుని, మేము ఫోటోగ్రఫీ కళను మరియు దాని సామాజిక ప్రభావాన్ని స్మరిస్తున్నాం. 1837లో లూయిస్ డాగురు మరియు జోసెఫ్ నైసెఫోర్ నీప్స్ అభివృద్ధి చేసిన డాగేరియోటైప్ అనే ఫోటోగ్రఫీ పద్ధతి ప్రారంభమైన రోజున ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు అని తెలియజేశారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ ఒక విజువల్ భాషగా మారింది అని, ఇది సంస్కృతులను కలిపే శక్తిగా పనిచేస్తూ, చరిత్రను నమోదు చేస్తూ సామాజిక అవగాహనను పెంచుతూ, ప్రపంచాన్ని చూసే దృష్టిని మార్చుతుంది అని ఒక ఫోటో వెనెక ఎన్నో భావోద్వేగాలు, కథలు మౌనంగా చెప్పే సందేశాలు ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లను గుర్తించి కొత్త తరం యువతలో ఫోటోగ్రఫీపై ఆసక్తిని పెంపొందించడం కోసం ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. అందులో బాగా ఫోటోలు తీసీన విద్యార్థినులకు ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ కరుణ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.శ్రీనివాస్ రావు, అస్సిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్‌టిహెచ్ కేంద్రం పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**మొదటిపేజి తరువాయి**

హాజరై శిలాఫలకం ఆవిష్కరించి కేంద్రాన్ని ప్రారంభించనున్నారనీ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక రూరల్ పరిధిలోని ఆర్ టి ఐ హెచ్ కేంద్రాన్ని కలెక్టర్, ఆనం కళా కేంద్రంలో ఏర్పాట్లను నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమం దృష్ట్యా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం, ముఖాముఖి స్క్రీన్ ఏర్పాట్లు, వేదిక వద్ద భద్రతా చర్యలు, సీటింగ్, స్టేజి నిర్మాణం వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో పకడ్బం దీగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరంలో ప్రారంభమవుతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్ & యాక్సిలరేషన్, పెట్టుబడి & ఫైనాన్సింగ్ వంటి అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు, యువత, పారిశ్రామిక వేత్తలు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ హబ్ ఉపయోగ పడనుందని పేర్కొన్నారు. =×ఎ విద్యార్థులు, స్టార్టప్‌లు, మీవీజులకు నూతన ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు. ఆగస్టు 20న అనం కళా కేంద్రంలో జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి 147 పరిశ్రమలు, 85 స్టార్టప్‌లు, 950 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా హాజరవుతారని తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్టిహెచ్ నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం వేదికగా ఏర్పాట్లను సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

## పెద్దాపురం నియోజవర్గంలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

జిల్లా స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దాపురం రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం చేరుకుని జిల్లాస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 23న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటించేందుకు అవకాశం ఉందన్నారు.ఈ పర్యటన అధికారకంగా ఖరారు కాలేదని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో అనువైన ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాటులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ జీ.కాంత్తు, పీసీబీ ఈఈ శంకర్రావు, డీపీవో వి.రవికుమార్ సీపీవో పీ త్రినాథ్, ఐ అండ్ పీఆర్ డీడీ డి.నాగార్జున ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ‘కన్నా’కు పితృ వియోగం

**మొదటిపేజి తరువాయి**

తండ్రి చేదోడు వాదోడుగా ఉంటూ కన్నబాబుకు సలహాలు సూచనలు అందిస్తూ నియోజకవర్గానికి ఒక పెద్ద దిక్కుగా ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ఆయనే ముందుండి సహాయ సహకారాలు అందించే వారిని ఆయన అభిమానులు గుర్తు చేసుకున్నారు.కురసాల పార్థివ దేహానికి వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాల కృష, గుడివాడ అమర్నాథ్, మార్గాన భరత్, తోట రాంజీ, అల్లి రాజబాబు, దవులూరి దొరబాబు, జక్కంపూడి రాజా, అనంతబాబు, జోగి రమేష్, ఎల్లంపల్లి శ్రీనివాస్, ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి, టీడీపీ నేతలు పిల్లి అనంతలక్ష్మి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ముత్యాల సతీష్, సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ప్రసాద్ బాబు, న్యాయవాది పులగం కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీవీఎస్ ప్రకాష్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బిందాన సురేష్, పలువురు పాత్రికేయులు సత్యనారాయణకు ఘన నివాళులు అర్పించారుజనసేన నాయకులు, బిజెపి నాయకులు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలకతీతంగా కన్నబాబు ఇంటికి వచ్చి సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

- జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్
- ఐ.జి.,ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ
- నో టు డ్రగ్స్, ఎస్ టు లైఫ్
- వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ పిలుపు
- నన్నయలో స్ఫూర్తిదాయకంగా యాంటీ ర్యాగింగ్ వీక్, ఈగల్ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్




**రాజానగరం, మేజర్ న్యూస్ :** తాను రాజమహేంద్రవరం వాసినే అని, మహనీయులు జన్మించిన రాజమహేంద్రవరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థుంతా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, డ్రగ్స్ సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని ఐ.జి. ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మంగళ వారం యాంటీ ర్యాగింగ్ వీక్, ఈగల్ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, ఐ.జి. ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ ఐ.పి.ఎస్., ఎస్పీ కె నగేష్ బాబు, సౌత్ జోన్ డిఎస్పీ భవ్యశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి హాజరై నన్నయ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ.జి. రవికృష్ణ మాట్లాడుతూ తాను రాజమహేంద్రవరంలో పుట్టి, పెరిగానని, ఇక్కడే విద్యాభ్యసం పూర్తి చేసానని రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రాజరాజనరేంద్రుడు, ఆదికవి నన్నయ, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయులు నడయాడిన పుణ్య ప్రాంతం రాజమహేంద్రవరం అని అటువంటి ఈ ప్రాంతంలో ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కు ఈగల్ కృషి చేస్తుందని, సుమారు 40 వేల విద్యా సంస్థల్లో ఈగల్ కమిటీలు నియమించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సైబర్ స్పేస్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేటి టెక్నాలజీ యుగంలో భయం, దురాశ, వ్యామోహం, అవమానం వంటివి సైబర్ నేరాల పెరుగుదలకు కారణాలు అవుతున్నాయని చెప్పారు. ఎక్కువ మంది నేరగాళ్ళు సైబర్ స్పేస్ లో ఉన్నారని యువత అవగాహన కలిగి తల్లిదండ్రులకు, పెద్దలకు సమాజానికి అవగాహన కల్పించాలని చెప్పారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఏ సమాచారం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ బారినపడి ఆత్మహత్యలు చేసుకున్నవారు అనేక మంది ఉన్నారని ఉదాహరణలతో వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇతర దేశాలకు తీసుకువెళ్ళి పాస్పోర్ట్ లు స్వాధీనం చేసుకొని సైబర్ నేరాగాళ్ళుగా మారుస్తున్నారని వాపోయారు. సత్యాన్ని అనుసరించి జీవించాలని, తాను రాష్ట్రంలోని నేరాలకు అడ్డాగా ఉన్న ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని గత 10 సంవత్సరాల నుండి నేరాలు లేకుండా అరికట్టి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, వారంతా మా కుటుంబ సభ్యులు అయ్యారని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని విద్యార్థులంతా గ్రంథాలయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని, అధ్యాపకుల మార్గదర్శకంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈగల్ ఎస్పీ కె నగేష్ బాబు మాట్లాడుతూ భయంలోను, అభద్రత భావంలోను మనుషులు జీవించకూడదని, ఆనందంగా జీవితాన్ని గడపాలన్నారు. అనవసరమైన విషయాల్లో యువత కాలాన్ని గడుపుతూ పెడదారిని నడుస్తున్నారని చెప్పారు. ఆనందకరమైన జీవితానికి అర్థం తెలియక యువత అనర్థాలు ఎదుర్కొంటున్నారని, ఆకర్షణలకు గురై జీవితాలను మధ్యలో ముగిస్తున్నారని చెప్పారు.తరువాత ఐ.జి. రవికృష్ణ సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి అంశాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులతో డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటామని, వాటి జోలికిపోమని ప్రతిజ్ఞ చేయించారు.

అలాగే ఈగల్ ఆంధ్రప్రదేశ్ రూపొందించిన డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, సౌత్‌జోన్ డీఎస్పీ భవ్యశ్రీ, ఈగల్ డిఎస్పీ పి.సూర్య మోహన్ రావు, న్యాయాధికారి నందెపు నాగేంద్రరావు, స్టూడెంట్ అఫర్స్ డీన్ ఆచార్య ఎన్. ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ఉచిత బస్సుకు వ్యతిరేకంగా ఆటో కార్మికుల నిరసన



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో శ్రీ సాయి దుర్గ భవాని,విజయ దుర్గ భవాని,జై దుర్గ భవాని యూనియన్లు ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆటో కార్మికులు మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆటో కార్మికులు లింగవరం కాలనీ నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ల సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నామని వాపోయారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉన్నత చదువులు చదివి మా కాళ్ళపై మేము నిలబడాలని ఆటో ద్వారా జీవనంపాటి పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ పథకాలకు మేము వ్యతిరేకులము కాదని. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆటో కార్మికులకు కుటుంబాలు రోడ్డున పడకుండా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కార్మిక వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొప్పుల నాగభూషణం, జోగా సత్తిబాబు, కూసి వసంత కుమార్, నీలి నాగేశ్వరరావు, నడికట్ల వెంకన్న, తనకాల శ్రీను, గేసాల ప్రసాద్, పొన్నగంటి కృష్ణ, మాదేపల్లి దొరబాబు, తాతపూడి పెద్ద, దొండపాటి నాగేశ్వరరావు తదితర ఏలేశ్వరం పట్టణ మూడు యూనియన్ల ఆటో కార్మికుల నిరసన

ఏలేశ్వరం పట్టణంలో శ్రీ సాయి దుర్గ భవాని,విజయ దుర్గ భవాని,జై దుర్గ భవాని యూనియన్లు ఓనర్స్ అండ్ వర్కర్స్ ఆటో కార్మికులు మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆటో కార్మికులు లింగవరం కాలనీ నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ల సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నామని వాపోయారు.ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉన్నత చదువులు చదివి మా కాళ్ళపై మేము నిలబడాలని ఆటో ద్వారా జీవనంపాటి పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ పథకాలకు మేము వ్యతిరేకులము కాదని.ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆటో కార్మికులకు కుటుంబాలు రోడ్డున పడకుండా న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కార్మిక వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొప్పుల నాగభూషణం, జోగా సత్తిబాబు,కూసి వసంత కుమార్,నీలి నాగేశ్వరరావు,నడికట్ల వెంకన్న, తనకాల శ్రీను, గేసాల ప్రసాద్, పొన్నగంటి కృష్ణ,మాదేపల్లి దొరబాబు,తాతపూడి పెద్ద, దొండపాటి నాగేశ్వరరావు తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కాకినాడ కమిటీ ఆధ్వర్యాన శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరు ఎరిగింపు దిగ్విజయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కాకినాడ కమిటీ ఆధ్వర్యాన శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం కాకినాడ జేఎన్టీయూ ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద వేదిక నిర్మించి, కొలువు తీర్చి, ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 4వ రోజు ఆగస్టు 19 న మంగళవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుండి ప్రారంభించి వినాయకుడు గుడి పక్కనుండి ఎస్వీ రంగారావు విగ్రహం సెంటర్ మీదుగా నాగమల్లితోట జంక్షన్ గుండా భానుగుడి వరకు అక్కడి నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్ తిరిగి కృష్ణ కొలువు ప్రాంతం వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది . మంగళవారం ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉప అధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రంభల వెంకటేశ్వర రావు, జనసేన కాకినాడ నగర ఉప అధ్యక్షులు అడబాల సత్య నారాయణ, వరహాలబాబు పాల్గొని స్వామి కార్యకర్ణం సమర్పించి పూజ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామిదర్శనం చేసుకుని ఊరు ఎరిగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- కాకినాడ కమిటీ, అధ్యక్షుడు, సభ్యులు సలాది అనిల్ కుమార్, సాయి, శేఖర్ శాంతరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కృష్ణుడు పౌర్ణమి, అమావాస్యలకి మధ్య అష్టమి తిథిలో పుట్టి జ్ఞాన అజ్ఞానములకు వారథిగా ఉన్నాడనీ, ఊరిలోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నామని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## ఆదిత్య ఫార్మసీ కళాశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీలో "యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ మరియు టైఫాయిడ్ వ్యాక్సినేషన్" పై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫార్మసీ విద్యార్థులను ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు దారితీసే లక్ష్యంతో చేపట్టినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత్ బయోటెక్ రీజినల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ, టైఫాయిడ్‌కు కారణమయ్యే సాల్మొనెల్లా టైఫీ సూక్ష్మజీవి వివిధ యాంటీబయాటిక్స్‌కు ఎలా ప్రతిఘటన (రెసిస్టెన్స్) పెంచుకుంటున్నదనీ వివరించారు. అలాగే, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ దేశంలో మరణాల రేటును పెంచుతున్న ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారుతుంది అని పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డా.డి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ, టైఫాయిడ్ వ్యాక్సినేషన్ ద్వారా సంక్రమణలను నిరోధించవచ్చని, అలాగే కొన్ని పౌల్ట్రీ ఫార్మ్‌లలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వలన మానవులకు కూడా ప్రభావం చూపే రెసిస్టెన్స్ సమస్యలు తలెత్తుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. డి. సతీష్ కుమార్, డా. భాస్కరరావు, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల 25న బీజేపీ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చా కార్యక్రమం





**– అనంతరం శోభా యాత్ర**

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు పీ.వీ.ఎన్.మాధవ్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం సత్యనారాయణ విలాస్‌లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాలీ సంబంధించిన పూర్తి కార్యాచరణను మరియు చేయవలసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా పెద్దలు, నాయకులకు, మండల అధ్యక్షులకు ఇన్చార్జిలకు ప్రధాన కార్యదర్శులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అడబాల మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీన ఉదయం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అమలాపురంలో ఉదయం బస్టాండ్ సమీపంలో చాయ్ పే చర్చా కార్యక్రమం అనంతరం శోభా యాత్ర పాదయాత్ర గడియార స్తంభం మీదుగా ర్యాలీ కొనసాగుతుంది అని, అనంతరం బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దేవానంద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ మీద విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు గురించి మీరా మాట్లాడేది అన్నారు. పులివెందులలో ఎప్పుడైనా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయా అన్నారు. కూటమి ప్రభుత్వంలో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు సేచ్ఛగా జరిగాయి. ఓటర్లు భయం లేకుండా వచ్చి ఓట్లు వేశారన్నారు. రాష్ట్రంలో కూటమికి ఆదరణ పెరుగుతుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం అనే పేరుతో చేస్తున్న పర్యటనల్లో అద్భుత స్పందన వస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అన్నారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ సారధ్యం కార్యక్రమం ద్వారా సమాజానికి ఉపయోగపడిన వారిని కాబోయే తరాలకు పరిచయం చేసే విధంగా మాధవ్ చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అమలాపురంలో అద్భుతమైన స్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాశ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బాధ్యతలు స్వీకరించాక అన్ని జిల్లాలలో క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తున్నారు. 25వ తేదీన అమలాపురంలో పర్యటన చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల కలిగే లాభాలు ప్రజలకు అర్థం అయిందని, గత జగన్ నాయకత్వంలో అరాచక పాలన జరిగింది అని, అనంతరం ప్రజలు విసిగిపోయి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. అమరావతి మునిగిపోతుందని అసత్యం ప్రచారం చేశారు. వాస్తవంగా అమరావతిలో ఎక్కడ మునిగిపోయే పరిస్తితి లేదు. ఎన్నో కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ వైసీపీ నేతలు పెట్టుబడి పెట్టేవారిని భయపెడుతున్నారన్నారు. ఇక్కడ పెట్టుబడి పెడితే నష్టపోతారు అని వారికి చెబుతున్నారని అన్నారు. ప్రజలు వైసీపీ ని తరిమికొట్టే పరిస్థితి ఏర్పడింది. జగన్ జాతీయ జెండాను కూడా ఎగరవేయలేని పరిస్థితి ఉంది. వాళ్ళ సొంత మీడియా చానళ్లు ద్వారా అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్మోహన్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జ్ తమనంపూడి రామకృష్ణారెడ్డి, అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకురమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యుల భాషా, జిల్లా పదాధికారులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఏస్సీ కార్పొరేషన్‌కు 341 కోట్ల రూపాయలు నిధులు కేటాయింపు



**– రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్**

**చైర్మన్ పెదపూడి విజయకుమార్ వెల్లడి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎస్సీ యువతకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పనలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏస్సీ కార్పొరేషన్ కు 341 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందని రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్ తెలిపారు.

మంగళవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్ ఉదయం ఎస్.సి కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతోను, ఎస్సీ మాల సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలతో సమావేశమై తమ కార్పొరేషన్ ద్వారా చేపట్టవలసిన కార్యాచరణలపై చర్చించి, సూచనలు, సలహాలు స్వీకరించారు. అనంతరం మద్యాహ్నం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాల వెల్ఫేర్ కార్పొరేషన్ అమలు చేస్తున్న కార్యక్రమాలు, భావి ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 5 ఏళ్ల పాటు ఎస్సీ యువతకు ఒక్క ఉపాధి కార్యక్రమం కూడా అమలు చేయకుండా ఎస్సీ కార్పోరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఎస్సీ కార్పొరేషన్ కు నూతన ఉత్తేజం, జవసత్వాలను తిరిగి కల్పిస్తోందని, ఇందులో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ కు 341 కోట్లు నిధులు కేటాయించిదని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఈ సంవత్సరం 26,200 మందికి ఉపాధి రుణాలు కల్పించే ప్రణాళిక అమలు జరుగుతోందన్నారు. అలాగే ఎస్సీ యువతకు నైపుణ్యాల శిక్షణ, అభివృద్ధి లక్ష్యంగా నాక్ సంస్థ ఆద్వర్యంలో 3 కోట్ల నిధులతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను కార్పొరేషన్ నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ యువతలో ఆర్థిక అక్షరాస్యతను, ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌ను పెంపొందించి, 2047 నాటికి ఎస్సీ కుటుంబాలలో ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్త, పారిశ్రామికవేత్త ఉండేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఎన్.ఎస్.ఎఫ్.డి.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డిసి ఆర్థిక సహాయ కార్యక్రమాలను త్వరలో పునరుద్దరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ మాల యువత, పెద్దలతో నిర్వహించిన మీటింగ్ ద్వారా వారి అవసరాలు, ఆకాంక్షలను తెలుసుకున్నామని, వాటిని ప్రభుత్వం దృష్టికి సమర్పించి, అవసరమైన కార్యచరణలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని వనరులు ఆధారంగా ఎస్సీ మాలల ఆర్థిక ప్రగతికి లోకలైజ్డ్ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తామని చైర్మన్ విజయకుమార్ తెలియజేశారు. అలాగే కార్పొరేషన్ అమలు చేస్తున్న ఉపాధి, శిక్షణా కార్యక్రమాలను మాల యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాల వెల్పేర్ కార్పొరేషన్ డైరక్టర్లు దానం లాజర్ బాబు, కొల్లాబత్తుల అప్పారావు, చెల్లు అశోక్, మద్దా మణి,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ జె.సత్యవతి పాల్గొన్నారు.

## రాజమండ్రిలో సీపీఐ జనసేవాదళ్ వాలంటీర్ల శిక్షణ...

**23న చలో ఒంగోలును జయప్రదం చేయండి**

**– సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తుఫానులు, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో బాధితులకు సేవా కార్యక్రమాలు అందించడంలో మతతత్వ శక్తులకు, విచ్ఛిన్నకర, వేర్పాటు వాదులకు వ్యతిరేకంగా దేశ సమైక్యతా సమగ్రతల పరిరక్షణకు సీపీఐ జనసేవాదళ్ వాలంటీర్లు చేస్తున్న కృషి అభినందనీయమని సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. ఈనెల 23, 24, 25 తేదీలలో ఒంగోలులో జరుగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగే ప్రజా ప్రదర్శనల్లో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతులో పాల్గొనే జనసేవాదళ్ వాలంటీర్ల శిక్షణా శిబిరాన్ని మంగళవారం ఉదయం స్థానిక ఆనందనగర్ పార్క్ వద్ద మధు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో మతోన్మాద శక్తులు పెచ్చుమీరి మతసామరస్యానికి విఘాతం కలిగిస్తూ అశాంతిని సృష్టిస్తున్న పరిస్థితుల్లో జనసేవాదళ్ వాలంటీర్లు దేశంలో మతసామరస్య సాధన లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. తొలుత సీపీఐ పతాకాన్ని మధు ఆవిష్కరించారు.మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి లావణ్య, రెడ్డి రమణ, సుబ్బారావు తాతారావు కృప నాగేశ్వరావు సాయి సన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మహిళకు రూ.40 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



**కాజులూరు, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం జగన్నాథగిరి గ్రామానికి ఒక మహిళకు, కె గంగవరం మండలం శివల గ్రామానికి చెందిన మరో మహిళకు రూ. 20 వేలు చొప్పున మొత్తం రూ. 40 వేలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే బొజ్జపు మంగ( జగన్నాథగిరి ), సన్నపు నాగమణి ల(శివల గ్రామం) ఆర్థిక పరిస్థితి బాలేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. వీరిద్దరి దీనస్థితిని స్థానిక కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణ సాయంగా చెరో రూ.20 వేలు చొప్పున చెక్కును ఆర్థిక సహాయంగా అందిం చారు. కష్టం అని తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో సహాయం చేసిన మంత్రి సుభాష్‌కు మంగ, నాగమణితో పాటు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## 39 డ్వాక్రా సంఘాలకు రూ.6.28 కోట్ల చెక్కు పంపిణీ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురంలోని అంబేద్కర్ భవన ంలో మంగళవారం నిర్వహించిన డ్వాకారుణమేళా కార్యక్రమంలో 39డ్వాక్రా గ్రూపుల మహిళా సంఘాలకు రూ.6.28 కోట్ల చెక్కును ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సురిబాబు రాజు, ఏపీఎం సూర్య నారాయణ, నూనే రామారావు, కృష్ణమూర్తి, రేలంగి వెంకట్రావు, సీసీలు జి.శ్రీను, ఎస్.శ్రీనివాసు, సిహెచ్.జాన్ రత్నం, బి.దుర్గ యానిమేటర్లు, డ్వాక్రా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఆరు పరీక్షా కేంద్రాల్లో న్యాయ విభాగం నియామక పరీక్షలు

- హాజరు కానున్న 25,173 మంది అభ్యర్థులు
- కంప్యూటర్ ఆధారిత పరీక్షలు - ఆగస్ట్ 20వ తేదీ నుండి 24 వరకు
- టైపిస్ట్, స్టెనోగ్రాఫర్, కాపీయిస్ట్, డ్రైవర్ పోస్టులకు నైపుణ్య పరీక్షలు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జ్యుడీషియల్ జిల్లాలలో స్టెనోగ్రాఫర్ (గ్రేడ్-III, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, కాపీయిస్ట్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, ప్రాసెస్ సర్వర్ మరియు ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల నియామక కంప్యూటర్ ఆధార పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలియ చేశారు. ఈ పరీక్షలు 20.08.2025 నుండి 24.08.2025 వరకు జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షిఫ్టుల వారీగా పరీక్ష సమయాలు ఉంటాయని, షిఫ్ట్ రిపోర్టింగ్ సమయం గేట్ క్లోజ్/లాగిన్ పరీక్ష ప్రారంభం ముగింపు (సాధారణ) వివరాలకు అదనంగా కోర్టు అధికార ప్రతినిధి, పరీక్షా నిర్వాహకులు గుర్తించిన దివ్యాంగుల కోసం అరగంట అదనపు సమయం ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. దివ్యాంగులకి సహాయకారి అవసరం ఉంటే ఆయా పరీక్షా కేంద్రాల్లో తగిన ఆధారాలు చూపించి, ఆమేరకు అర్హత కలిగిన వారికి ఆమేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. మొదటి షిఫ్ట్ ఉ.7:30ఉ.8:45అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయం ఉ.9:00 నుంచి 10:30 వరకు దివ్యాంగులకు ఉ. 11:00 వరకు.2వ షిఫ్ట్ ఉ.11.00 నుంచి మ.12:15 వరకు అభ్యర్థు లను అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయం మ.12.30 నుంచి మ.2.00వరకు దివ్యాంగులకు మ.2.30 వరకు, 3 వ షిఫ్ట్మ.2.30 నుంచి సా.3 45 వరకు అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయం సా.4.00 నుంచి మ.సా.5.30 వరకు దివ్యాంగులకు సా.6.00 వరకు అభ్యర్థులకు ముఖ్య సూచనలు తెలియ చేస్తూ, పరీక్షా గేట్లు పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మూసివేయ బడతాయన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ మరియు చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడీ తప్పనిసరిగా వెంట తీసుకురావాలన్నారు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ సమస్యల కోసం హెల్ప్‌డెస్క్ ఫోన్: 0863-2372752, ఇమెయిల్ : helpdesk-hc.ap.@alj.gov.inను సంప్రదించ వచ్చు అని పేర్కొన్నారు. CBT పరీక్షే ఫైనల్ ఫలితాలే అభ్యర్థుల ఎంపిక కోసం ప్రామాణికం అని, ఇంటర్వ్యూ ఉండవని తెలిపారు. స్టెనోగ్రాఫర్, టైపిస్ట్, కాపీయిస్ట్, డ్రైవర్ పోస్టులకు విడిగా నైపుణ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బెంచ్‌మార్క్ వైకల్యం గల అభ్యర్థులకు అవసరమైతే స్క్రైబ్ సౌకర్యం కోర్టు ద్వారా నియమించబడిన ఎగ్జామినర్ ఙజూ సెంటర్ ఇన్‌ఛార్జ్ అనుమతితో కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అధికారులకి పరిపాలనా సూచనలు చేస్తూ .. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న కాకినాడ జిల్లా, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రంపచోడవరం రెవెన్యూ డివిజన్ అధికారులకి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు శాఖ - ఆధ్వర్యంలో షిఫ్ట్ వారీగా అన్ని కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ - బస్ స్టాండ్ నుండి పరీక్షా కేంద్రాల వరకు ప్రత్యేక బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా బస్సుల పై పరీక్షా కేంద్రాలు వివరాలు తెలియ చేయాలని స్పష్టం చేశారు. ఙజూ సాంకేతిక బృందం - ప్రతి కేంద్రంలో సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం సిబ్బంది అందుబాటులో ఉంటారని, అవసరమైతే 0863- 2372752 ను సంప్రదించాలని తెలిపారు.

-ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పరీక్షా కేంద్రాలు, తేదీలు హాజరయ్యే అభ్యర్థుల వివరాలు

అమలాపురం పరిధిలోని శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (చెయ్యేరు గ్రామం)లో 1710 మంది అభ్యర్థులు 22, 23 మరియు 24 ఆగస్టు తేదీలలో పరీక్షలకు హాజరుకానున్నారు. అదే విధంగా బట్లపాలెం వద్ద ఉన్న బి.వి.సి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కేంద్రంలో 1485 మంది అభ్యర్థులకు 22, 23, 24 ఆగస్టు తేదీలలో పరీక్షలు నిర్వహించనున్నారు. కాకినాడ జిల్లాలోని రాయుడుపాలెం వద్ద సాఫ్ట్ టెక్నాలజీస్ కేంద్రంలో 2350 మందికి 20, 21, 22, 23 ఆగస్టు తేదీలలో పరీక్షలు జరుగుతాయి. అచ్యుతాపురం రైల్వే గేట్ దగ్గర ఉన్న ఙూచీ డిజిటల్ జోన్ లో 6265 మంది అభ్యర్థులు 20 నుండి 24 ఆగస్టు వరకు ఐదు రోజుల పాటు పరీక్షలకు హాజరు కానున్నారు. రాజమహేంద్రవరం పరిధిలో లూథర్‌గిరి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ లోని ఙూచీ డిజిటల్ జోన్‌లో అత్యధికంగా 12,913 మంది అభ్యర్థులు 20 నుండి 24 ఆగస్టు వరకు ఐదు రోజుల పాటు పరీక్షలకు హాజరు కానున్నారు. అదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సూరంపాలెం కేంద్రంలో 450 మంది అభ్యర్థులకు 24 ఆగస్టు తేదీన పరీక్ష జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోలీసు, ఆర్టిసి, సమాచార, తదితర సమన్వయ శాఖల అధికారులకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# రద్దయిన పాలసీల పునరుద్ధరణకు ఎల్ఐసి ఇచ్చిన ప్రత్యేక వెసులుబాటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

- ప్రీమియంలు చెల్లించడం ఆపేసి ఐదు ఏళ్ళు మించకపోతేనే పాలసీల పునరుద్ధరణ సాధ్యం
- లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తణుకు బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్(ఏఓఐ) అధ్యక్షుడు సలాది ఉదయభాస్కరరావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఎల్ఐసి పాలసీలకు సంబంధించిన ప్రీమియములు సకాలంలో చెల్లించకపోవడంతో తాత్కాలికంగా రద్దు అయిన జీవిత బీమా పాలసీల పునరుద్ధరణకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) చక్కటి అవకాశాన్ని ఇచ్చిందని ఈ అవకాశాన్ని ఏజెంట్ మిత్రులతో పాటు పాలసీదారులు కూడా వినియోగించుకోవాలని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తణుకు బ్రాంచ్ ఏజెంట్స్ యూనియన్ (ఏఓఐ) అధ్యక్షుడు సలాది ఉదయభాస్కరరావు ఒక ప్రకటనలో కోరారు. ఆగస్టు 19వ తేదీ మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 18వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు రద్దయిన పాలసీలకు జీవం పోసే ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ స్పెషల్ రివైవల్ క్యాంపెయిన్‌ను ఎల్ఐసి ప్రకటించిందని పాలసీల పునరుద్ధరణ కోసం అపరాధపు వడ్డీ లపై ప్రత్యేక వడ్డీ రాయితీ ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రత్యేక వడ్డీ రాయితీ నాన్ లింక్డ్ బీమా పాలసీలకు 30 శాతం లేదా గరిష్టంగా 5000 వరకు వడ్డీ రాయితీ ఉంటుంది అన్నారు. సూక్ష్మ బీమా పాలసీలకు ప్రత్యేక వడ్డీ రాయితీ మినహాయింపు ఇస్తుంది అన్నారు. ప్రీమియంలు చెల్లించడం ఆపేసి ఐదు సంవత్సరాలు మించకపోతేనే పాలసీల పునరుద్ధరణ సాధ్యమవుతుంది అన్నారు. పాలసీ టెరం పూర్తయిన లేదా వ్యవధి తీరిన పాలసీలకు ఇది వర్తించదు అన్నారు. అనివార్య కారణాలతో సకాలంలో ప్రీమియంలు చెల్లించ లేకపోయిన పాలసీదారులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది అని ఆయన వెల్లడించారు. పాత పాలసీలను పునరుద్ధరించుకోవడం వల్ల అవి అందించే ప్రయోజనాలు దూరం కాకుండా ఉంటాయని ఆయన అన్నారు. ఈ ప్రత్యేక వెసులుబాటును ఏజెంట్లు అందరూ తమ యొక్క పాలసీదారులకు తెలియజేసి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పాలసీదారుడు వినియోగించుకునేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అందుబాటులోకి యూరియా

- ఏడిఏ జి.శ్రీనివాస్




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులకు అందుబాటులో యూరియా ఉన్నట్లు ఏ డి ఏ. జి. శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ 50 టన్నులు యూరియా అందుబాటులోకి రాగా మరో 50 టన్నుల యూరియా మంగళవారం రైతు సేవ కేంద్రాలకు తీసుకొచ్చినట్లు ఏడిఏ. జి. శ్రీనివాస్ తెలియజేశారు. గండేపల్లి మండలంలో వరి నాట్లు 2,360 హెక్టర్ లో సాగు చేయగా మినప 376 హెక్టార్లు, వేరుశనగ 42 హెక్టార్లు వ్యవసాయ సాగు చేస్తున్నట్లు ఏడీఏ తెలిపారు. రైతులకు అవసరార్థం గత 15వ తేదీ తెచ్చిన యూరియా జెడ్ రాగంపేట, నీలాద్రి రావు పేట, తాళ్లూరు, గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులోకి రాగా మంగళవారం తెచ్చిన యూరియా 50 టన్నులు నాయికింపల్లి, ఎల్లమిల్లి, సూరంపాలెం, మురారి గ్రామాల రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాల రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఒక్కొక్క బస్తాకు 266 రూపాయల 50 పైసలు చెల్లించి తీసుకొనవచ్చునని ఆయన అన్నారు. అలాగే రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువు లను రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని అవసరమైన రైతులు తప్పనిసరిగా ఉపయోగించు కోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా మరియు నానో డీఏపీలు ద్రవ రూపంలో అందుబాటులోకి రావడం జరిగిందని ఇందులో కూడా పోషకాలు పంట తీసుకోవడానికి అనువైన రూపంలో ఉన్నాయని కావున రైతులు పిచికారీ చేసి నానో ఎరువులు పిచికారీ చేసి మంచి ఫలితాలు సాధించవచ్చును అన్నారు. ఇందుకోసమే నాలుగు డ్రోను లను మండలంలో మంజూరు చేశామన్నారు. అలాగే మండలంలో ఎక్కడైనా సమస్యలున్నాయెడల మండల వ్యవసాయ అధికారి దృష్టికి కానీ,తన దృష్టికి రైతులు తీసుకురావచ్చునని ఆయన తెలిపారు. ముఖ్యంగా రైతులందరూ ప్రస్తుత వాతావరణం దృష్టిలో ఉంచుకుని పంటలు పాడవకుండా ఉండేందుకుగాను నీరు తగినంత ఉంచుకుని మిగతాది కిందకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆదిత్య యూనివర్సిటీ సివిల్ విభాగంలో వెబినార్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం "వేస్ట్ టు వెల్త్: గ్లోబల్ ప్రాస్పెక్టివ్‌లో వ్యర్థ పదార్థాల వినియోగం" అనే అంశంపై వెబినార్‌ను నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నైలో ప్రొఫెసర్‌గా ఉన్న డా.వి.వందన దేవి హాజరై వ్యర్థాల నిర్వహణ సవాళ్లు, లోకలైజ్డ్ రీసైక్లింగ్ అవసరం, నిర్మాణంలో రీసైకిల్ పదార్థాల వినియోగం పై విలువైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమం కార్యక్రమం డా.బి.రామ్మోహన్ రెడ్డి స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. డా. ఎస్. గోవిందరాజన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ వెబినార్ విద్యార్థుల్లో పర్యావరణ భద్రతపై అవగాహన పెంచింది మరియు వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చే నూతన దృక్పథాన్ని ముందుంచింది. ఈ కార్యక్రమంలో డా.టి.సుమన్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచేందుకు జిల్లాస్థాయి క్విజ్ పోటీలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యువతలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో భాగంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మరియు మాదకద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి క్విజ్ పోటీలను జిల్లాలో గల జూనియర్ కళాశాల పిల్లలకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో నిర్వహించుట జరిగినది. ఒక కళాశాల నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులను పాల్గొనే అవకాశము కల్పించుట జరిగినది. ఈ కార్యక్రమములో డా. ఐ.ప్రభాకర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టి.బి. అధికారి మరియు పి.బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా విద్యార్థినీవిద్యార్థులను ఉద్దేశించి డా. ఐ.ప్రభాకర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టి.బి. అధికారి వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా యువత హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, జిల్లాను "హెచ్.ఐ.వి./ఎయిడ్స్ రహితముగా" చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అంతే కాకుండా జిల్లా స్టయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలిచి కాకినాడ జిల్లాకు గుర్తింపు తేవాలని ఆశించారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మూడు జూనియర్ కళాశాలు విజేతలుకు మొదటి స్థానము ఎచీవర్స్ జూనియర్ కళాశాల, ఎస్.దీవెన సౌమ్య,కె.హర్షిత, బహుమతి రూ.5000లు, రెండో స్థానము శ్రీ వికాశ్ జూనియర్ కళాశాల,షేక్. నజీమీన్ గోశ్య, వి.షణ్ముఖ ప్రియ, బహుమతి రూ.4000లు, మూడవ స్థానము ఆదిత్య జూనియర్ కళాశాల,ఆర్.మాధురేశ్వరి, కె.శ్రీవిద్య, బహుమతి రూ.3000లు గెలుపొందారు. వీరిని రాష్ట్ర స్థాయిలో జరిగే క్విజ్ పోటీలకు ఎంపిక చేయడమ జరిగినది. ఈ కార్యక్రమంలో పి.బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఎమ్.వి.రత్నం రాజు, జిల్లా మానిటరింగ్ & డేటా ఆఫీసర్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగము, డా. భారత్ టి.హెచ్ వార్డ్, జి.జి.హెచ్. పాల్గొన్నారు.

# కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి ఖాళీల భర్తీతోపాటు ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి చేయాలి

– కేంద్ర మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**న్యూఢిల్లీ/కాకినాడ, మేజర్ న్యూస్ :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మంగళవారం కేంద్ర కార్మిక, ఉపాధి మరియు యువజన, క్రీడా వ్యవహారాల మంత్రి డా.మాన్సుఖ్ మాండవియాని కలిసి ప్రజలకు సంబంధించిన రెండు ముఖ్య అంశాలపై విజ్ఞప్తి చేశారు. కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రిలో సిబ్బంది కొరత సమస్యను ప్రస్తావించారు. 500 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రిలో మొత్తం 205 పోస్టులు మంజూరై ఉన్నప్పటికీ, ప్రస్తుతం 88 కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు 43% సిబ్బంది కొరత ఉంది. ఇందులో స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్స్, నర్సింగ్ ఆఫీసర్లు, టెక్నీషియన్లు వంటి విభాగాలు ఉన్నాయి. తూర్పు గోదావరి మరియు పరిసర జిల్లాలకు చెందిన 2 లక్షలకు పైగా కార్మికులు, వారి కుటుంబాలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతుండగా, సిబ్బంది కొరత వలన రోగులకు సమయానికి చికిత్స అందడంలో ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ఖాళీలను తక్షణం భర్తీ చేసి ఆసుపత్రి పూర్తి స్థాయి సేవలు అందించేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు. అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని ప్రస్తావించారు.

రాష్ట్రంలో జాతీయ క్రీడా ప్రావీణ్య కేంద్రాలు (ఎన్‌సిఈ) ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి, ప్రతి జిల్లాలో అదనపు ఖేలో ఇండియా సెంటర్స్, రాయలసీమలో కొత్త ఎస్ఏఐ ట్రైనింగ్ సెంటర్ స్థాపన వంటి ప్రతిపాదనలను సమర్పించారు. "కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి కార్మికుల కుటుంబాలకు జీవనాధారం. ఖాళీలు భర్తీ చేస్తే ఆరోగ్య సేవలు మెరుగుపడతాయి. అదే విధంగా ఖేలో ఇండియా ప్రాజెక్టులు పూర్తయి, కొత్త క్రీడా మౌలిక వసతులు ఏర్పడితే యువత ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఈ రెండు రంగాల్లోనూ కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని నమ్ముతున్నాను" అని సతీష్ బాబు తెలిపారు.

# పేదలకు అండగా నిలిచే విధంగా సేవా కార్యక్రమాలు

– నులుకుర్తి వెంకటేశ్వరరావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** "మన ఇంట్లో జరిగే వేడుక ఏదైనా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలి" అనే ఆశయంతో, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు తన జన్మదిన వేడుకలను పేద ప్రజలకు అంకితం చేయాలని ఆకాంక్షించారని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ ఎన్నికల కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం సానా సతీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కాకినాడ అశోక్ నగర్‌లోని జనావళి వృద్ధాశ్రమంలో నులుకుర్తి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధుల మధ్య రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు జన్మదిన కేక్ కట్ చేసి, వృద్ధులకు అందజేశారు. అదేవిధంగా వృద్ధులకు బ్రెడ్‌లు, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంలో నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "జన్మదినం అనేది మనకోసమే కాదు, సమాజంలోని నిరుపేదలకు, వృద్ధులకు ఉపయోగపడే రోజుగా మారాలి. సతీష్ బాబు ఆకాంక్ష మేరకే ఈ వేడుకలు వృద్ధాశ్రమంలో నిర్వహించాం" అన్నారు. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు కాకినాడ జిల్లా అభివృద్ధిపై కూడా సతీష్ బాబు ప్రాముఖ్యతనిస్తూ మాట్లాడడం పట్ల, జిల్లా ప్రజల హృదయాలలో ఆయన స్థిరమైన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వృద్ధాశ్రమ నిర్వాహకులు మందపల్లి శ్యామ్, నాయకులు వెలిగొట్ల శ్రీనివాస్, మహిపాల శ్రీనివాస్, కాటూరి తిరుమలరావు, పళ్ళ జగదీష్, గుత్తుల రవికుమార్, దమ్ము నూకరాజు, బండి బుజ్జిబాబు, పాలిక ప్రసాద్, లోవబాబు, వల్లంపల్లి నారాయణ, కృష్ణారెడ్డి, పాకలపాటి మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 24న ఉచిత గుండె వ్యాధి పరీక్ష చికిత్స శిబిరం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కాకినాడ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి సంజీవని ట్రస్ట్ మరియు ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఈనెల 24న ఉచిత గుండె వ్యాధి పరీక్ష మరియు చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామకృష్ణ మరియు కోరమండల్ హెచ్.ఆర్. అధికారి వంశీ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే చిన్నారులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. స్థానిక వాకలపూడిలో నున్న కోరమండల్ హాస్పిటల్ ప్రాంగణంలో 24 ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే చిన్నారుల లక్షణాలను డాక్టర్ రామకృష్ణ వివరిస్తూ పెదవుల చుట్టూ మరియు చర్మం నీలి రంగులోకి మారడం, శ్వాస తీసుకోవడం ఇబ్బంది, ఆహారం తీసుకోకపోవడం, ఎదుగుదల లేకపోవడం, నీరసంగా ఉండడం వంటివారు ఈ శిబిర సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం శ్రీ సత్యసాయి సంజీవని ట్రస్ట్ వారి భాగస్వామ్యంతో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించబడుతుందని, రోగికి మరియు ఇద్దరు సహాయకులకు ఉచిత భోజన మరియు వసతి సదుపాయం కల్పించబడుతుందన్నారు. పెద్దలకు గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఉచితంగా నిర్వహించబడుతుందని డాక్టర్ రామకృష్ణ వివరించారు. వివరాలకు 80197 00720, 82476 98182 మరియు 799 33 33 116లో సంప్రదించవచ్చు అన్నారు.

## వై.వెంకటరత్నంకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు వై.వెంకటరత్నం సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందాయి. వై.వెంకటరత్నంకు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. వై.వెంకటరత్నం సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఆప్టిమల్ కోడింగ్ అండ్ డీకోడింగ్ ఫర్ అండర్‌వాటర్ కమ్యూనికేషన్'ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.బి.ప్రభాకరరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఎమ్మెల్యే వనమాడిని మర్యాదపూర్వకంగా కలిసిన పెదపూడి విజయ్‌కుమార్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్వగృహం నందు మంగళవారం ఆంధ్రప్రదేశ్ మాల కోపరేటివ్ ఆర్థిక సహకార సంఘం చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాల కోపరేటివ్ ఆర్థిక సహకార సంఘం చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్ మరియు మాల కోపరేటివ్ ఆర్థిక సహకార సంఘం డైరెక్టర్లు కొల్లాబత్తుల అప్పారావు, దానం లాజర్ బాబు, చెల్లి అశోక్, మద్దా మణిలను సాలువాతో సత్కరించారు. కూటమి ప్రభుత్వం దళితులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు మరియు తదితర అంశాలపై వనమాడి కొండబాబు, పెదపూడి విజయకుమార్ చర్చించారు. సికోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 16వ నెంబర్ జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు చర్యలు

## : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**– ప్రధానంగా జేవిఆర్ సెంటర్ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవారం వరకు విస్తరించి ఉందని ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోతున్నారని, ముఖ్యంగా 2003 వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబం లో తర్వాత కాలంలో అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు.

ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలబద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి, ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగ్గంపేట ప్లే ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గత్కారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామని అదేవిధంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతి

**– ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే నెహ్రూ హామీ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్లోని టిడిపి కార్యాలయంలో ప్రభుత్వం ఉచిత బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికులకు జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్నామని తమ సమస్యలను పరిష్కరించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ను మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధి కల్పించేందుకు కృషి చేయాలని 40 సంవత్సరాలకే పెన్షన్ ఏర్పాటు చేయాలని, చదువుకున్న ఆటో కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని ఇలా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వంతో మీ సమస్యలు మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తానని ముఖ్యంగా చంద్రబాబు ఉచిత బస్సు ప్రకటించినప్పుడే ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నుంచి నియోజకవర్గంలో ఉన్న 1700 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, తోపాటు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి ప్రతి ఆటో డ్రైవర్ కు ఇన్సూరెన్స్ కల్పిస్తామని ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలం, ప్రభుత్వ రుణంతో ఇల్లు నిర్మించుట అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, దేవరపల్లి మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, రాయి సాయి, బద్ది సురేష్, వేములకొండ జోగారావు, పీల మహేష్, గల్లా రాము, య ద్రంశెట్టి మణికంఠ, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 93 బీసీ కులాల ఐక్యవేదిక మరియు మన పార్టీ వ్యవస్థాపకులు, ఎక్స్ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన రైతు బజార్ రోడ్డులో రాష్ట్ర కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాకిరెడ్డి భాస్కర్ గణేష్‌బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలవారి కోసం ఎంతో ధనం వెచ్చించి ఎంతో శ్రమపడి 93 బీసీ కులాలను, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఏకం చేసి మన పార్టీ స్థాపించిన మహోన్నత వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్, వారు కృషి ఫలించి అప్పటిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, తరువాత తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ ప్రజారాజ్యం పార్టీలు బీసీలను గుర్తించి 100 సీట్లు కేటాయించడం జరిగింది, దానికి కారణం కాసాని జ్ఞానేశ్వర్ అని బీసీ లందరూ గుర్తుపెట్టుకోవాలని కాసాని కృషి ఫలితమే ఈరోజున బడుగు బలహీన వర్గాలకు మంచి గుర్తింపు వచ్చిందని తెలియజేస్తూ, ఈ సందర్భంగా 93 బీసీ కులాల ఐక్యవేదిక తరపున మా బడుగు బలహీన వర్గాలకు సరైన సముచిక స్థానాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఈ సందర్భంగా కోరుచున్నాము, అదే విధంగా కాకినాడ జిల్లాలో వెలమలకు తుని, ప్రత్తిపాడు నియోజికవర్గంలో టిక్కెట్ ఇవ్వాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగర సంగం జిల్లా అధ్యక్షులు నక్క కిషోర్, రజిక కార్పొరేషన్ డైరెక్టర్ ఏ.డి.వి.మెంటారావు. పద్మశాలి జాతీయ నాయకులు మనకంటే సత్యనారాయణ, ఆవుపాటి ఉమా శంకర్, అంగులూరి ధర్మారావు, బీసీ యువత మాకిరెడ్డి సూర్య తేజ, కేత దివాకర్, కొప్పిశెట్టి మహేష్, నున్న సాత్విక్, తలారి లక్కీ తదితరులు పాల్గొన్నారు.



# పవనాచార్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణా జయంతి పూజలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా విశాఖపట్టణం శ్రీ రాఘవేంద్రస్వామి మఠ మఠాధికారి పవనాచార్ ఆధ్వర్యంలో కృష్ణ జయంతి పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వీయ పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవనాచార్ మాట్లాడుతూ మధ్వ సంఘ సభ్యుల మరియు భక్తుల సహకారంతో విశేష కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు శ్రీ పేజావర్ మఠాధిపతులు శ్రీ విశ్వప్రసన్నతీర్థ స్వామీజీ ఆదేశానుసారం ఉడిపి శ్రీకృష్ణ అనుగ్రహంతో సుమారు ఐదు గంటల పాటు ఈ పూజా కార్యక్రమం జరిగింది. అనంతరం అందరూ క్షీరముతో మరియు జలముతో ఆర్ఘ్య ప్రధాన పూజలను నిర్వహించారని పవనాచార్ తెలిపారు. మఠములో ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాస్త్రంగాను మరియు గురువుల ఆదేశానుసారం నిర్వహిస్తూ అందులో భక్తులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని పవనాచార్ చెప్పారు. ఎంతో పవిత్రమైన విశిష్టతతో కూడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం భారతీయ ఇతిహాస చరిత్రలో ప్రధాన ఘట్టం అని పవనాచార్ వివరించారు. కార్యక్రమంలో మధ్వ సంఘ అధ్యక్షులు కోటి నరసింహారావు, కార్యదర్శి ముఖ్యప్రణారావు, ఉపాధ్యక్షులు లక్ష్మణరావుతో పాటు కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం కృష్ణాజిల్లా ప్రసాదంపాడుకు చెందిన దార్ల శ్రీనివాస సాయి ప్రసాద్ , కుసుమ శ్రీ దంపతులు రూ. 52,500లు; ఒడిస్సా భువనేశ్వర్‌కు చెందిన దండు తనీష్ వర్మ, దండు హనీష్ వర్మ, వారి కుటుంబ సభ్యులు రూ. 25.116లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ అల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## రావులపాలెంలో ఓట్ చోర్ గద్ది చోడ్ కొవ్వొత్తుల ర్యాలీ



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటంలో భాగంగా బిజెపి, ఎలక్షన్ కమిషన్‌కి వ్యతిరేకంగా కొత్తపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు, కాశి ఆధ్వర్యంలో "వోట్ చోర్ – గద్ది చోడ్" నినాదాలతో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రౌత్ ఈశ్వరరావు కాశి మాట్లాడుతూ దేశంలో బిజెపి పరిపాలన సాగించడం దాని వెనక దొంగఓట్లుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాత్ర కీలకమన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషనర్ కూడా సహాయం చేయటం చాలా దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గ్రంధి శేషగిరిరావు, రావులపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుప్పాల రాంబాబు, కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు పల్లి విజయ్ కుమార్, కోట వాసు, ఊడిమూడి తమ్మిరాజు, పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో గిరిజన గ్రామాల అభివృద్ధి





## – ఐటీడీఏ పివో కట్టా సింహాచలం

**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి గిరిజన గ్రామం అభివృద్ధి చెందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరిగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఏడు మండలాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో ఆది కర్మయోగి పిఎం జూగా, డిఎ జూగా ప్రోగ్రాం అమలు చేయుటకు మాస్టర్ ట్రైనర్లతో మండల స్థాయి ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, డీఎఫ్ఓ రవీంద్ర ధామ ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2047 సంవత్సరం నాటికి మారుమూల ప్రాంతాలలోని గిరిజనులు, గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయుటకు, అదేవిధంగా త్రాగునీరు, వైద్యం, విద్య, రహదారులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గ్రామ విజన్ మ్యాప్ సిద్ధం చేయుటకు ఆది కర్మయోగి ప్రోగ్రాం, పిఎం జుగా, డిఎ ప్రోగ్రాం ద్వారా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లతో మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగుతుందన్నారు. ఎంపిక చేసిన గిరిజన గ్రామాల ప్రజలకు వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించి ఈ ప్రోగ్రాం అమలు చేయుటకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. మండలస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఐటీడీఏ ద్వారా సహాయ సహకారాలు అందచేయడం జరుగుతుందన్నారు. చదువుకున్న గిరిజన యువతీ యువకులకు ఆది కర్మయోగి ప్రోగ్రాం ద్వారా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చెయ్యవచ్చని ఆయన అన్నారు. ఆది కర్మయోగి ప్రోగ్రాం ద్వారా రానున్న రోజుల్లో ఏజెన్సీ ప్రాంతం ఒక మోడల్ రోల్‌గా తీర్చిదిద్ద వచ్చునన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆది కర్మయోగి విధి విధానాలు ద్వారా గిరిజనులు మారుమూల గ్రామాలు అభివృద్ధి చేయుటకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏజెన్సీ గ్రామాలలో ముఖ్య సమస్యలు గ్రామ విజన్ మ్యాప్ ద్వారా తెలుసుకొని ఆయా సమస్యలు పరిష్కరించే విధంగా 2047 సంవత్సరం నాటికి గిరిజన ప్రాంత అభివృద్ధికి ఆది కర్మయోగి ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మండల స్థాయి ట్రైనర్లు పూర్తిస్థాయిలో ఆది కర్మయోగి విధి విధానాలు అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 19 వ తేదీ నుండి ఈనెల 21 తేది వరకు రోజుకో సబ్జెక్టు చొప్పున మూడు రోజులపాటు జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం డీఎఫ్ఓ రవీంద్రధామ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలు ఆచరిస్తూ గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, అదేవిధంగా బాగా వెనకబడిన గిరిజనగ్రామాలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలలో విద్య, వైద్యము, త్రాగునీరు, రహదారులు ఏర్పాటు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు జి. శారదా దేవి, చంద్ర కిరణ్, శిరీష, రామం, అచ్యుత్ కిరణ్, ధ్రువ కుమార్, ఏడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డేవిడ్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, విద్యాశాఖ అధికారులు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వైద్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.

# ధవళేశ్వరం వద్ద వరద ఉద్ధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో, అదే విధంగా పై ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్లు, ఆమేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి తెలిపారు. మంగళవారం ఉదయం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా పరిస్థితిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ%ొ% ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద తాకిడి పెరిగిందని, భద్రాచలం వద్ద మిగులు జలాలను ఎప్పటికప్పుడు విడుదల చేయడంతో ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి ఉద్ధృతి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈనెల 21న మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే అవకాశముందని, ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారులు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇప్పటికే పునరావాస కేంద్రాల్లో తగిన ముందస్తు ఏర్పాటు చేయడంలో రెవెన్యూ డివిజనల్ అధికారుల చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి యాత్రికులకు సూచిస్తూ గోదావరిలో స్నానాలు ఆచరించేవారు లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అధికారుల హెచ్చరికలను అనుసరించి అప్రమత్తంగాన్ ఉండాలన్నారు. పై ప్రాంతాల్లో నీటి మట్టం తగ్గుతున్నప్పటికీ యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

–మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రీడింగ్ వివరాలు ..

బ్యారేజ్, ధవళేశ్వరం రీడింగ్స్ (19–08–2025) జలాలు (క్యూసెక్కులు) ధోరణి

ఉదయం 6.00 గం.లకు... 8,29,424 స్థిరంగా

ఉదయం 9.00 గం.లకు 8,23,083 స్థిరంగా

ఉదయం 10.00 గం.లకు .... 8,23,083 స్థిరంగా

ఉదయం 11.00 గం.లకు 8,23,083 స్థిరంగా

మధ్యాహ్నం 12.00 .గం.లకు 8,08,083 తగ్గుతూ

మధ్యాహ్నం 1.00.గం.లకు 7,90,098 తగ్గుతూ

మధ్యాహ్నం 2.00.గం.లకు 7,75,208 తగ్గుతూ

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులు జీను మణి బాబుని ఘనంగా సత్కరించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్‌లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణి బాబును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు అనంతరం నూతనంగా నిర్మాణమైన షాపులకు జీడిమణి బాబు చేతుల మీదుగా తాళాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో నూతనంగా మండల టిడిపి అధ్యక్షులుగా నియమితులైన మాకు అత్యంత ఆప్తులు జీను మణిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించేందుకు విచ్చేసామని నాయకత్వంలో మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవ్వడానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా రాజమండ్రి రోడ్ లో మా షాపులు 20 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులకు గురైన మాకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన తర్వాత మా షాపులు నిర్మాణానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన జ్యోతుల నెహ్రూకి జ్యోతుల నవీన్ కి మా షాపు యజమానులు అందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కింతాడ రాజు, కందుకూరి రమణ, ముక్క రాజు, నాని, రమణ, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తిని ఘనంగా సత్కరించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కోకో కోలా కంపెనీ వద్ద జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ యజమానులు ఈ సందర్భంగా ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించేందుకు విచ్చేసామని వారికి ధన్యవాదాలు తెలియజేశామని అదేవిధంగా రాజమండ్రి రోడ్ లో మా షాపులు 20 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులకు గురైన మాకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన తర్వాత మా షాపులు నిర్మాణానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన జ్యోతుల నెహ్రూకి జ్యోతుల నవీన్ కి మా షాపు యజమానులు అందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కింతాడ రాజు, కందుకూరి రమణ, ముక్క రాజు, నాని, రమణ, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## వీఆర్వో కిషోర్‌ను సత్కరించిన వైసిపి నాయకులు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ఉత్తమ విఆర్వో అవార్డు అందుకున్న అవసరాల కిషోర్ పలువురికి ఆదర్శప్రాయుడని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కలెక్టర్ సగిలి షన్మోహన్ ఇతర ముఖ్య అధికారుల చేతుల మీదుగా ఉత్తమ విఆర్వో అవార్డు పొందిన ఏలేశ్వరం విఆర్వో అవసరాల కిషోర్‌ని వైఎస్ఆర్సిపి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి ఆధ్వర్యంలో బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టౌన్ వైసీపీ నాయకులు విఆర్వో అవసరాల కిషోర్ ఉత్తమ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దలే కిషోర్, సుంకర హైమావతి రాంబాబు, సామంతుల హైమావతి సూర్యకుమార్, కోరాడ రామలక్ష్మి ప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు వాగు బలరాం, పైలా విజయ్ కుమార్, దేగల చంద్రమౌళి, పేకల జాన్, దత్తి రాజా, లోగీసు శేఖర్, పట్టా సుబ్బారావు, టౌన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.